క్లుప్తంగా

ఘనంగా పోలేరమ్మ జాతర



పోలేరమ్మ ఆలయంలో పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: మండలంలోని పుల్లారెడ్డికండ్రిగ దళితవాడలో బుధవారం గ్రామదేవత పోలేరమ్మ జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించారు. తొట్టంబేడు వైఎస్సార్ సీపీ కన్వీనర్ బియ్యపు పవిత్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజార్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు గంగిరెడ్డి, నాదముని, రవీంద్రరెడ్డి, సునీత, సురేష్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, జ్యోతి, వరమ్మ, సుజన, జీవన, రాజీ, లీలావతి, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటికి వెండి బిల్వ పత్రాల మాల సమర్పణ



వెండి బిల్వపత్రాల మాల అందజేస్తున్న సీఐ అంజూయాదవ్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరునికి తిరుపతికి చెందిన శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ అంజూయాదవ్ బుధవారం 108 వెండి బిల్వపత్రాల మాల, అలాగే 6.960 గ్రాముల బంగారు ముక్కుపుడకను ఆలయ అధికారులకు అందజేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం పలికారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు విజయసారథి, యుగంధర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలకు ఆడిట్‌పై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న బాలాజీరెడ్డి

ఏర్పేడు: పొదుపు సంఘాలు పుస్తకాల రికార్డులు నిర్వహించడం అవసరమని రాస్ మహిళా భారతి ప్రాజెక్ట్ అధికారి బాలాజీరెడ్డి అన్నారు. బుధవారం ఏర్పేడులో రాస్ పొదుపు సంఘాల మహిళలకు ఆడిట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. బ్యాంకు రుణాలను క్రమం తప్పకుండా వాయిదాలతో చెల్లిస్తే మళ్లీ రుణాలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ వినాయక్, ఆడిట్ అధికారి సుబ్బారావు, రాస్ సిబ్బంది జంతి, తిరుపాల్, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద వసతుల కల్పన ముఖ్యం



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రాంతాల్లో నీరు, నీడ వసతి కల్పించడంతోపాటు ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండేలా చూడాలని ఎంపీడీఓ నరసింహరావు ఆదేశించారు. బుధవారం ఆయన పల్లమాలలో జరుగుతున్న ఉపాధి పనులు, కూలీల హాజరు పరిశీలించారు. సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూలీలు నాలుగు గంటల పాటు పనిచేస్తే రూ. 272లు గిట్టుబాటు అవుతుందని, టార్గెట్ ప్రకారం కూలీలు తగ్గకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పండ్లతోటలు పెంపకం వైపు రైతులకు అవగాహన కల్పించి, వారి నుంచి నెలాఖరులోపు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ భానుప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ హెచ్‌ఎంకు వీడ్కోలు సన్మానం



బాలాజిని సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, టీచర్లు

ఏర్పేడు: మండలంలోని పల్లం ప్రధానోపాధ్యాయుడు బాలాజికి బుధవారం వీడ్కోలు సన్మానం చేశారు. ఇటీవల ఆయన బదిలీపై రేణిగుంట మండలంలోని కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, ఉపాధ్యాయులు శాలువలు, పూలమాలలతో ఆయన్ను సన్మానించి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఆయనతోపాటు బదిలీపై వెళ్లిన సునీత, వసంతకుమారిలను కూడా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు, రెడ్డెప్ప, మెహర్‌బాబా, సోమశేఖర్‌రాజు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మహా కుంభాభిషేక పూజలు



చల్లేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేక పూజల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



చక్రేశ్వరస్వామి ఆలయంలో కుంభాభిషేక పూజల్లో రుత్వికులు, ఎమ్మెల్యే తదితరులు

శ్రీకాళహస్తి: స్థానిక పానగల్‌లోని శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ చల్లేశ్వరస్వామి, ముత్యాలమ్మ గుడి వీధిలోని చక్రేశ్వరస్వామి ఆలయాల్లో బుధవారం శాస్త్రోక్తంగా మహా కుంభాభిషేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తొలుత వినాయకపూజ, హోమపూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామినాథన్ గురుకుల్ ఆధ్వర్యంలో వేదపండితులు కలశ స్థాపన అనంతరం ప్రధాన కలశ జలాలను ఆలయ శిఖరంపైకి తీసుకెళ్లి వేదోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పూజార్చన కార్యక్రమలకు హాజరయ్యారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ, పాలకమండలి ఆధ్వర్యంలో చల్లేశ్వరస్వామి ఆలయానికి రూ.30లక్షలు, చక్రేశ్వరస్వామి ఆలయానికి రూ.20లక్షలు వెచ్చించి జీర్ణోద్ధరణ పనులు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయా ప్రాంతాలు సస్యశ్యామలం కావాలనే సంకల్పంతో మహాకుంభాభిషేకం చేసినట్లు చెప్పారు. చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, తమ పాలకమండలి హయాంలో 9 ఆలయాలకు మహా కుంభాభిషేకం నిర్వహించడం పూర్వజన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు జయశ్యామ్, రమాప్రభ, సునీత, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు పాండు, సుబ్బారావు, శ్రీదేవి, శోభ, ఆలయ అధికారులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం

నారాయణవనం: టీటీడీ అనుబంధ చంపకవల్లీ సమేత పరాశరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో బుధవారం త్రిశూల స్నానం, ధ్వజావరోహణంతో పరిసమాప్తమయ్యాయి. ఉదయం అర్చకులు నిత్య కైంకర్యాలు, ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. గంగాళంలోని జలంలో త్రిశూలాన్ని మూడు మునకలు వేయించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం కైంకర్యాలు, నైవేద్య సమర్పణ అనంతరం ధ్వజస్తంభం నుంచి నందీశ్వరుని చిత్రపటమున్న వస్త్రాన్ని అవరోహణం చేయించారు. ఉత్సవాలను నిర్వహించిన అర్చకులకు బహుమానంతో సత్కరించారు. స్థానిక ఆలయాల సూపరింటెండెంట్ ఏకాంబరం, ఆలయ అధికారి నాగరాజు, జమేదార్ రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.



చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

'జగనన్న సురక్ష' సద్వినియోగం చేసుకోండి



నాగలాపురం వెస్ట్ దళితవాడలో లబ్ధిదారులకు బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. బుధవారం మధ్యాహ్నం నాగలాపురం సచివాలయం-1 పరిధిలోని వెస్ట్ దళితవాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని సంక్షేమ బావుటా బుక్‌లెట్లతో వివరించారు. అలాగే జగనన్న సురక్ష గురించి తెలియజేయడంతోపాటు అవసరమైన సేవలు దీనిద్వారా వలంటీర్ల సాయంతో పొందాలని సూచించారు. వలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వ పథకాలు అర్హుల ఇళ్లకే చేరుతున్నాయన్నారు. జగనన్న జనరంజక పాలనను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దిక్కుతోచని స్థితిలో పనిగట్టుకుని బురద చల్లుతున్నాయని విమర్శించారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

తమ గ్రామ వీధుల్లో సిమెంటు రోడ్డు వేయించాలని, జగనన్న కాలనీకి పైపులైన్ ద్వారా తాగునీటి వసతి కల్పించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. సచివాలయానికి మంజూరయ్యే రూ.20 లక్షలతో సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీఓ పద్మజ, ప్రజాప్రతినిధులకు సూచించారు. మరికొందరు ఇళ్ల స్థలాలు, జగనన్న ఇల్లు, పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

గడప గడప నిధులు పుష్కలం : డ్వామా పీడీ

గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా చేపట్టే పనులకు నిధులు పుష్కలంగా ఉన్నాయని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ ఎమ్మెల్యేకు తెలిపారు. నాగలాపురంలో గడప గడపకు విరామ సమయంలో ఆయన ఎమ్మెల్యేతో సమావేశమయ్యారు. ప్రతి సచివాలయానికి మంజూరైన రూ.20 లక్షలతో పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఆయన కోరారు. అనంతరం జగనన్న సురక్ష షెడ్యూల్, సర్వేలపై పిచ్చాటూరు, నాగలాపురం ఎంపీడీఓలు పద్మజ, శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సింధు, సర్పంచ్ సుధ, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు, రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శి చిందేపల్లి మధుసూదన్, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, సర్పంచ్ పయణి, ఏఎంసీ డైరెక్టర్లు కులశేఖర్ రెడ్డి, అలగేశన్, షాబుద్దీన్, ట్రేడ్ యూనియన్ చైర్మన్ ఎస్‌ఎం సురేష్, నాయకులు శ్యామ్, పాల్ పద్మనాభం, డానియేల్, జేమ్స్, సుబ్రమణ్యం, మునస్వామి, దేశప్పన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను పక్కాగా నిర్వహించండి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ శేఖర్

బుచ్చినాయుడుకండ్రిగ: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ ఆదేశించారు. జగనన్న సురక్ష అమలుపై బుధవారం ఆయన ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సచివాలయాల సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, వలంటీర్లకు అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు. వలంటీర్లు వారి పరిధిలోని కుటుంబాలకు వెళ్లి పరిష్కారం కాని సమస్యలను నమోదు చేసుకోవాలని, వాటిని సచివాలయంలో తెలియజేయాలన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో నమోదైన సమస్యల పరిష్కారానికి 1వ తేదీన కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహరావు, ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, డీటీ శివయ్య, ఈఓపీఆర్‌డీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుండేలిగుంట సచివాలయంలో..

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): జగనన్న సురక్ష కార్యక్రమానికి విజయవంతం చేయాలని నోడల్ అధికారి సురేంద్రరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుండేలిగుంట సచివాలయంలో వలంటీర్లు, గృహసారథులకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, గురువారం నుంచి వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహనతో పాటు 11 రకాల ధృవీకరణ పత్రాలు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డీడీఓ ఆనంబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేకు సహకరించండి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలో చేయనున్న సర్వేకు భవన, స్థల యజమానులు సహకరించాలని కమిషనర్ బాలాజీ నాయక్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు భూమిని యజమానుల సమక్షంలో సర్వే చేసి ఖచ్చితమైన కొలతలు వేసి చూపిస్తారన్నారు. ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూహక్కు పత్రం ఇస్తారన్నారు. ఇంటింటికీ సచివాలయాల సిబ్బంది వచ్చిన సమయంలో స్థలం, భవనాల వివరాలు సేకరణకు వాటి యజమానులు సహకరించి వారికి కావాల్సిన పత్రాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ముక్కంటి సేవలో హెబ్బాపటేల్



ఆలయ ధ్వజస్తంభం వద్ద హెబ్బాపటేల్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం ప్రముఖ సినీనటి హెబ్బా పటేల్, ఎమ్మెల్యే డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద అధికారులు వారికి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం పలికారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు



గర్భిణికి సీమంతం చేసి సారె ఇస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: అర్హత కలిగిన ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వాగివేడు పంచాయతీ ఎలంపల్లె, ఎలంపల్లె దళితవాడలో బుధవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని బుక్‌లెట్‌తో వివరించారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ మూడుసార్లు తాను సందర్శించినట్లు చెప్పారు. గతంలో నాయకులు అందుబాటులో ఉండేవారు కాదని, తాను మాత్రం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు. గ్రామంలో కాలువలు, సమస్యలు పరిష్కరించాలని, గుడి కట్టించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఆయన అంగన్‌వాడీ పాఠశాలను తనిఖీ చేశారు. గర్భిణికి సీమంతం చేసి సారెను అందజేశారు. అలాగే ఓ విద్యార్థికి అక్షరాభ్యాసం చేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గ్రామస్తుడు వెంకటేశ్వర్లు ఆచారి ఇటీవల మృతి చెందినట్లు ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఆయన మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వనమ్మ, ఎంపీటీసీ శివకుమార్, వైస్ సర్పంచ్ వాసుదేవరెడ్డి, శంకర్‌యాదవ్, ప్రసాద్‌యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, పాపయ్యయాదవ్, కృష్ణమూర్తి యాదవ్, తేజారెడ్డి, లోకేష్, పార్వతి, గురవయ్య, వయ్యాల కృష్ణారెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు వేగవంతం చేయండి : డీఈఓ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నాడు-నేడు రెండవ విడత పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో నాడు-నేడు 2వ విడత పనులపై బుధవారం ఆయన స్థానిక ఎంఆర్‌సీలో సమీక్షించారు.

మండలంలో నాడు-నేడు మొదటి విడతలో 27 పాఠశాలల్లో రూ.5 కోట్లతో పనులను పూర్తయ్యాయని, రెండవ విడత విడతలో రూ.6 కోట్లతో 22 పాఠశాలల్లో చేస్తున్న పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఫలితంగా నాడు-నేడు పనులతో పాఠశాలల భవనాల రూపురేఖలు మారిపోయాయని, కార్పొరేట్ పాఠశాలలకంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి టీచర్లు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం పాల్గొన్నారు.

'సిపాయి భరోసా' పంపిణీ



నిత్యావసర సరకులు అందజేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

ఏర్పేడు: మండలంలోని నాగంపల్లెలో ఇటీవల తొన్నాటి కోటయ్య(53)మృతి చెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పరామర్శించారు. సిపాయి భరోసా పథకం కింద ఏడాదికి సరిపడా 40 రకాల నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునిరెడ్డి, డాక్టర్లు బాబూరావు, రమణ, వైఎస్సార్ సీపీ నాయకులు దశరథరామిరెడ్డి, నర్సారెడ్డి, చంద్రయ్య, యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మ జాతరలో ఎమ్మెల్సీ

రేణిగుంట: స్థానిక భగత్‌సింగ్ కాలనీలోని సత్తెమ్మ జాతర వేడుకల్లో బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను శాలువా, పూలమాలలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రసూల్, ఆలయ కమిటీ సభ్యులు సదాశివరెడ్డి, రవికుమార్, దీనదయాళ్, మురళి, గోపి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వారపు సంత ప్రారంభం



సమావేశమైన మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం నుంచి వారపు సంత ప్రారంభించనున్నట్లు చైర్మన్ జ్ఞానాంబవారి మధురెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కమిటీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో నిర్వహిస్తున్న వారపు సంత కరోనా కారణంగా అప్పట్లో నిలిపివేశామన్నారు. అయితే ప్రస్తుతం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆదేశాలతో శుక్రవారం నుంచి తిరిగి పునః ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి పరిసర గ్రామాల్లో రైతులతో మాట్లాడామని, ప్రజలు సంతను సద్వినియోగం చేసుకుని రైతులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ లక్కమనేని కృష్ణ, కందాటి రఘు, కేశవరెడ్డి, కళత్తూరు మునిరాజా, రామానాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరులు పల్గొన్నారు

ట్రాఫిక్ స్తంభనతో ఇక్కట్లు



సీతారాంపేట వద్ద వాహనాలు

ఏర్పేడు: భారీ కంటైనర్ మలుపు తిరగలేకపోవడంతో ట్రాఫిక్ స్తంభించిన సంఘటన బుధవారం మండలంలోని సీతారాంపేట వద్ద చోటుచేసుకుంది. వివరాలు..బుధవారం తిరుపతి నుంచి శ్రీకాళహస్తి వైపు ఓ పరిశ్రమకు చెందిన భారీ పరికరంతో వెళుతున్న కంటైనర్ ఉదయం 6.30 గంటలకు సీతారాంపేట వద్ద మలుపు తిరగలేకపోయింది. దీంతో సుమారు 2 గంటలపాటు రోడ్డుకు ఇరువైపులా 3 కిలోమీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయాయి. వాహనదారులు, ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న ఏర్పేడు సీఐ శ్రీహరి తన సిబ్బందితో అక్కడికి చేరుకుని కంటైనర్ సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

శాస్త్రోక్తంగా రాజసూయ యాగం

శ్రీకాళహస్తి: పట్టణంలో చెన్నై రోడ్డులోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం రాజసూయ యాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామికి అభిషేక పూజల అనంతరం యాగపూజలు నిర్వహించారు. ఆ తర్వాత స్వామి అమ్మవార్లను చప్పరాలపై ఆశీనులు చేసి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



పురవీధుల్లో ఊరేగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి

అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించండి



మాట్లాడుతున్న బాబు

నారాయణవనం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలతో పాటు ఇతర ధ్రువీకరణ పత్రాలకు అర్హత ఉండి అందుకోలేని కుటుంబాలను గుర్తించాలని జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు అన్నారు. బుధవారం మండలంలోని కీళగరం, ఎరికంబట్టు సచివాలయాలలో జగనన్న సురక్షపై అవగాహన సమావేశాలు నిర్వహించారు. బాబు మాట్లాడుతూ, సేవలు, పథకాలకు అర్హత ఉన్న ప్రతి ఇంటికీ చేర్చడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఆయన అన్నారు. సమావేశాలలో సర్పంచ్ సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ హేమమ్మ, ఎంపీటీసీ రవి, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో చెట్ల తొలగింపునకు టెండర్

– అడ్డుకుని ధర్నా చేసిన టీడీపీ

రేణిగుంట: మండలంలోని గాజులమండ్యం ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీలోని చెట్ల తొలగింపునకు లిక్విడేషన్ ప్రక్రియలో భాగంగా బుధవారం నుంచి టెండర్ ప్రక్రియ ప్రారంభమైంది. అయితే దీనిని ఆపాలని డిమాండ్ చేస్తూ టీడీపీ నాయకులు ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన చేశారు. వివరాలు.. గాజులమండ్యం ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీ గత టీడీపీ హయాంలో మూతపడింది. అప్పటి నుంచి రైతులకు బకాయిలు, సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేదు. అయితే ఫ్యాక్టరీ ఆవరణలోని చెట్లను రూ.32లక్షలకు టెండర్ కోట్ చేశారు. ఫ్యాక్టరీ లిక్విడేటర్ అధికారి రవిబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు.. ఇక్కడి చెట్లను తొలగించి తద్వారా వచ్చే ఆదాయాన్ని బకాయిలను వినియోగిస్తామన్నారు. అయితే టీడీపీ నాయకులు ఇవేవీ పట్టించుకోకుండా ప్రభుత్వంపై నిందారోపణలు చేస్తూ ధర్నా చేశారు. రూరల్, ఏర్పేడు సీఐలు సుబ్బరాయుడు, శ్రీహరి, గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు.

ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్ మృతి



కుమారి భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు: వైఎస్ఆర్‌సీపీ నేత త్యాగరాజు సతీమణి, నాగలాపురం ఉపాధి కంప్యూటర్ ఆపరేటర్ కుమారి(48) మృతి చెందింది. కొన్ని రోజులుగా ఆమె తీవ్ర అనారోగ్యంతో చెన్నైలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం రాత్రి ఇంటికి తీసుకొచ్చారు. అర్ధరాత్రి 11.50 గంటలకు పిచ్చాటూరులోని ఆమె ఇంటి వద్ద తుదిశ్వాస విడిచింది. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం ఉదయం మృతురాలి భౌతిక కాయానికి గజమాలతో నివాళి అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వ పరంగా ఆమెకు రావాల్సిన అన్నీ అందేలా చూస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం ఉపాధి హామీ పుత్తూరు క్లస్టర్ ఏపీడీ సరిత, సీఓల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, సహోద్యోగులు నివాళులు అర్పించారు. వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, స్థానిక సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు విష్ణుప్రియ, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, మాజీ వైస్ ఎంపీపీ పాల పద్మనాభం, నాయకులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.



కుమారి (ఫైల్)

పళ్లికొండేశ్వరుని హుండీ ఆదాయం రూ.4.5లక్షలు



సురుటుపల్లెలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న ఉద్యోగులు



దాణాను స్వీకరిస్తున్న ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటుపల్లె శ్రీ పళ్లికొండేశ్వరాలయంలో హుండీ ఆదాయం .4,50,000 రూపాయలు సమకూరినట్లు ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం దేవదాయ శాఖ తిరుపతి డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఫణిరాజశయన సమక్షంలో 60 రోజులకు సంబంధించి హుండీ ఆదాయం లెక్కించినట్లు చెప్పారు.

ఆలయానికి దాణా వితరణ

పళ్లికొండేశ్వరాలయానికి శ్రీరంగం మిల్క్స్ ప్రొడక్ట్స్ చైర్మన్ దండా శ్రీనివాసన్ 1,30,000 రూపాయల విలువ చేసే మినరల్ మిక్చర్‌ను వితరణ చేశారు. ఆలయ గోకులంలోని పశువులను దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ వితరణ చేశారు. ఆలయ చైర్మన్, ఈఓ రామచంద్రా రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు ఆనంద్, మునివేలు తదితరులు పాల్గొన్నారు.